జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 6-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 126 పేజీలు: 4 వెల : రూ.7

## ఉద్దానంలో అక్రమ
# మినీ జీడి పరిశ్రమలు



పలాస, అక్టోబర్ 5 (వార్త): ఉద్దానం ప్రాంతములో అక్రమ మినీ జీడి పరిశ్రమలు ( బడ్డీలు) ఏర్పాటు చేసుకొని పలాసలోని కొందరు పెద్ద జీడి వర్తకులు ఈ బిజినెస్ నడుపుతున్నారు. పలాస, వజ్రపుకొత్తూరు, మందస తదితర మండలాల్లో వేలాది మినీ జీడి పరిశ్రమలు నడుస్తున్నాయి. ఈ మినీ జీడి పరిశ్రమలకు పేర్లు ఉండవు అలాగే లేబర్ చట్టాలు అమలకు చోటు లేదు. ఒక్కక్క జీడి బడ్డీలో 15 మంది వరకు మహిళా కూలీలు పనులు చెస్తున్నారు. ఉద్దానం లో సుమారు 50 వేల మంది వరకు మహిళా కూలీలు పనులు చేస్తున్నారు.బాయిల్ చేసిన జీడి పిక్కలను ఆయా మినీ జీడి బడ్డీలకు చిన్న వాహనాలు ద్వారా ఇక్కడకు చేరుతాయి. అలా బాయిల్ అయినా జీడి పిక్కలు మిషన్ల తో కట్ చేసి జీడి పప్పుగా తయారు చేస్తూన్నారు. అలా కేజీ జీడి పప్పు కు 20 రూపాయలు ఇస్తున్నారని వారు తెలిపారు. ఇలా రోజంతా శ్రమపడితే రోజుకు 300 వందలు వస్తుందని కూలీలు తెలిపారు. అయితే కూలీలకు అవసరమైన చేతులకు తొడుగులు

### పరిశ్రమలకు పేర్లుండవు..?
### లేబర్ చట్టాలు వర్తించవు..?
### అటు చూడని అధికారులు
### భారీగా ఎగ్గొడుతున్న టాక్స్

ఇవ్వడం లేదు. అంతేకాకుండా ఈ మినీ జీడి బడ్డీలకు సంబందించి లేబర్ చట్టాలు ఇక్కడ వర్తించవు. ముఖ్యంగా జీడి వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాలిసిన టాక్స్ ఎగ్గొడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ రేకు షెడ్లు వేసికొని ఆ స్థలము యాజుమానికి నెలకు 10 వేలు రూపాయలు అద్దె ఇచ్చి ఇక్కడ మినీ జీడి బడ్డీలు నడుస్తున్నాయి. ఇదంతా తెలిసిన అధికారులు చూసి చూడనట్టుగా ఉన్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రాంతీయులు కోరుతున్నారు.







# రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన ఆర్డీఓలు



శ్రీకాకుళం, అక్టోబం 5 (వార్త): శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలుగా నియమితులైన కే. సాయి ప్రత్యూష, ఎం.కృష్ణమూర్తిలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అక్కడే ఉన్న శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ ఆర్డీఓలను అభినందించారు.







జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నేడు ఉద్దానం కిడ్నీ విషాదాలు పుస్తకావిష్కరణ

పలాస, అక్టోబర్ 5 (వార్త): నేడు ఉద్దానం కిడ్నీ విషాదాలు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు పలాస మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ ద్రవిడియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ కె.ఎస్.చలం ఆవిష్కరించారు. కళింగ సీమ సాహిత్య సంస్థ అధ్యక్షులు సన్నశెట్టి రాజశేఖర్ అధ్యక్షత వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.




# పలాసలో వరుస దొంగతనాలు....?

### పోలీసులకు సవాళ్లు.....?
### మహిళలు టార్గెట్.. దేవుణ్ణి వదలేదు...
### క్రైమ్ టీమ్ ఏం చేస్తున్నట్టు..
### పట్టపగలే పదితులాలు అపహరణ





పలాస అక్టోబర్ 5 (వార్త): ప్రశాంతంగా ఉన్న పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గత మూడు వారాల నుంచి వరుస దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. మొన్న ఇంట్లో ఉన్న మహిళకు త్రాగునీరు అడిగి మెడలో బంగారాన్ని దోచుకు వెళ్లారు. అంతేకాకుండా ఓ మైనర్ బాలుడు జీడి ఫ్యాక్టరీలోకి దూరి కత్తితో హల్చల్ చేశాడు కొంత నగదు ఎత్తుకెళ్లాడు దాని సంబంధించి బాధితులు ఫిర్యాదు చేశారు. ఆ దొంగ తౌనాలు ముగియక ముందే నిన్న దుర్గమ్మ హుండి దొంగలు దోచుకున్నారు. శనివారం పట్టపగలు కాశీబుగ్గలోని చేపల బజార్ దగ్గర ఉన్న మహిళా మేడలు నుంచి సుమారు ప్రదితులాలు బంగారం, నల్లపూసలు, పుస్తెలతాడు లాంటివి ఎత్తుకెళ్లారని బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. వారం రోజుల్లో నాలుగు దొంగతనాలు పలాసలో జరిగితే పోలీస్ శాఖ ఏం చేస్తుందని ఇక్కడ పెద్ద చర్చగా మారింది. నిజానికి జిల్లా పోలీస్ భాస్ ప్రజలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ప్రజా సమస్యల సంబంధించిన అర్జీలను స్వీకరిస్తున్నారు. అంతేకాకుండా అక్కడ సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేస్తున్నారు. అయినా పలాసలో దొంగతనాలు ఆగడం లేదు. నేరాలను అదుపు చేసేందుకు వీలుగా క్రైమ్ టీమ్‌లు ఏర్పాటు చేసారు. ఆ టీమ్లు ఏమి చేస్తున్నాయి అని ఇక్కడ ప్రశ్నలు ఉన్నాయి. ఇలా పట్టణములో ఉన్న వారికే రక్షణ లేకపోతే గ్రామాల ప్రాంతంలో మహిళలకు ప్రజలకు రక్షణ ఎవరిస్తారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని పలాసలో దొంగతనాలను నియంత్రించే కార్యక్రమం చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# కాశీబుగ్గలోని ఓ ఇంటి కొనుగోలు భాగోతం..?

### నలిగిపోతున్న మిడిల్ క్లాస్ కొనుగోలుదారులు
### పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ?

పలాస అక్టోబర్ 5(వార్త): పేద మధ్య తరగతి వర్గాలు సొంత ఇంటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎలా గైన అప్పులు చేసి అయినా సొంత ఇళు కోసం ఆశపడుతుంటారు. అలంటి దే కాశీబుగ్గ లో జరిగింది.. దీనికి సంబంధించిన సేకరించిన వివరాలను ఉన్నాయి. వలాస పట్టణంలో సొంత ఇంటి కళ నిజం చేసేందుకు మధ్య తరగతి వర్గాలు గంపెడు ఆశలతో ఉంటారు. చిన్న ఫోటోలు తీసే వాడు ఒకడు మరో మిడిల్ క్లాస్ వ్యక్తి చిన్న దుకాణం పెట్టి పైస పైస కూడ పెట్టుకుని అప్పులు చేసి దాచిన సొమ్ము తో ఒక సొంత ఇళ్లు కొనేందుకు వీలుగా ముందుకొచ్చారు.వీరి సొంత ఇంటి కోసం వారు. పడుతున్న మదన తెలుసుకొని అలాంటి ఆలోచనతో ఉన్న మరో అప్పర్ మిడిల్ క్లాస్ వ్యక్తి ముందుకు వచ్చాడు. మంచితనంతో ఆఫర్ ఇచ్చాడు. ఈ ఆఫర్ కు సెంటిమెంట్ తోడు చేసి ఆ ఇద్దరు మిడిల్ క్లాస్ వారికి సమాచారం ఇచ్చాడు. నష్టాల్లో. ఉన్న పెద్ద మనిషి.ఆయన చెప్పిన మేరకు బ్యాంకులో తన ఇళ్లు మునిగి పోతుందని సహాయం చేస్తే ఇళ్లు మీకే అమ్ముతానాని భరోసా ఇచ్చాడు. అయితే అని ఆ ఇద్దరు ఇంటి యాజమని చెప్పిన మేరకు బ్యాంకులో తన ఇళ్లు తాకట్టు లో ఉన్న బ్యాంకు అప్పు తీర్చ లేక పోయాను అందువల్ల తనకు పబ్లిక్ లో డెమేజ్ అవుతుందని చెప్పిన మంచి మాటలను నమ్మి అనుకున్న విదంగా ఆ సొమ్ము 11 లక్షలు బ్యాంకు అప్పు తీర్చారు. ఆ మిడిల్ క్లాస్ మిత్రులు. దీంతో ఆ ఇళ్లు అమ్ముతాను మీరే తీసుకొండిని చెప్పడం తో నమ్మకం తో అంతా జరిగి పోయింది.ఆ ఒప్పందమేరకు అప్పులు చేసి మహిళల మెడలో బంగారం అమ్మి సుమారు 60 లక్షలు ఆ మిడిల్ క్లాస్ కొనుగోలుదారులు ఆ ఇంటిని కొన్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ కూడా జరిగిపోయిందట మొత్తం అమౌంట్ పాత ఇంటి యజమానికి చెల్లించినట్లు కొన్న వారు అంటున్నారు. అంత అయ్యాక ఇళ్లు కాళీ చేయమంటే కొంత సమయము ఇంటి పాత యజమాని కోరడముతో అలాగే అని గడువు ఇచ్చారు అయినా ఇళ్లు కాళీ చేయక పోవడం తో అధికార పార్టీ వద్దకు ఈ పంచాయతీ చేరింది. అలాగే కాశీబుగ్గ పోలీస్ వద్ద కు ఈ సమస్య చేరింది. తీరా శనివారం కొన్న ఇంటిని స్వాదీనము చేసుకునేందుకు కొన్న వారు సామానులతో శనివారం ఆ యింటికి వెళితే అమ్మిన పాత ఇంటి యజమని కొత్త మెలిక పెట్టడంతో ఈ ఘర్షణ వీదికి ఎక్కింది. దీంతో మొత్తం మీడియా అక్కడకు చేరింది ఇంతలో ఓ పోలీస్ పెద్దాయన అక్కడకు వచ్చి అన్ని విషయాలు విని కాశీబుగ్గ సిఇ వద్దకు శనివారం ఏడు గంటలకు ఇరువర్గాలు పంచాయతీకు రమ్మని ఆదేశాలు జారీ చేశారు. అక్కడ న్యాయం జరిగితే మంచిదని ఇక్కడ పెద్ద చర్చ జరుగుతుంది..

### ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్‌గా అనేపు
# రామకృష్ణ నాయుడు బాధ్యతలు స్వీకరణ



శ్రీకాకుళం, అక్టోబర్ 5 (వార్త): మార్క్ ఫెడ్ చైర్మన్‌గా కర్రోతు బంగారాజు శనివారం మార్క్‌ఫెడ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ, మేల తాళాలతో ఎంతో హటాహసంగా బాధ్యతలు స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. మార్క్‌ఫెడ్ ఎండి మేనేజర్ జీలాని సమూన్ (ఐఏఎస్) ఆధ్వర్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆయనతోపాటు నూతన డైరెక్టర్లుగా ఎంపికైన సభ్యులు అన్నేపు రామకృష్ణ నాయుడు శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం పెద్దపేట గ్రామానికి సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతల అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రుణపడి ఉంటానని, తనకు ఇచ్చినటువంటి పదవికి వన్నె తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందేలాగా చర్యలు చేపడతామన్నారు. పప్పుధాన్యాలకు మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు చేపడతామన్నారు. పసుపు, మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. అతనికి పలువురు అభినందనలు తెలిపారు.




## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

ఆమదాలవలస, అక్టోబర్ 5 (వార్త): నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస, పొందూరు మండలాల్లో వివిధ పంచాయతీల్లో సీసీ రోడ్లు, సిమెంట్ డ్రయిన్లతోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ చొరవతో ఏడు కోట్ల ఏభై అయిదు లక్షల రూపాయల నిధులు మంజూరైనట్టు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. పొందూరు మండలానికి 262.00 లక్షలు, ఆమదాలవలస మండలానికి 251.51 లక్షలు, బూర్జ మండలానికి 133.50 లక్షలు, సరుబుజ్జిలి మండలానికి 108.50 లక్షలు , కలెక్టర్ వారి ఆర్ సి నెంబర్ 105/2024, ప్రాప్తికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ మంచినీటి శాఖ అక్టోబర్ 4న జారీ చేసిన వృత్తులను ప్రాప్తికి నిధులు మంజూరుకు పరిపాలన ఆమోదం తెలియజేసి ఉన్నారని నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే కూన ధన్యవాదాలు తెలిపినట్టు టిడిపి కార్యాలయం ఎమ్మెల్యే తరపున ప్రకటనలో తెలిపారు.

## కిడ్నీ బాధితుడికి
# బెనర్జీ ఆర్థిక సాయం



సోంపేట, అక్టోబర్ 5 (వార్త ): కిడ్నీ వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్న రామయ్యపట్నం వాసికి ఉపాధ్యాయుడు నగిరి బెనర్జీ వైద్య ఖర్చులు నిమిత్తం రూ 5000 నగదు సాయం అందించారు. మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు , నిట్ట గోపాల్, ఎన్.గురుమూర్తిల సమక్షంలో బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. బెనర్జీ అందించిన సహాయానికి బాధిత కుటుంబం, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చండీయాగంలో మాజీమంత్రి శివాజీ, ఎమ్మెల్యే అశోక్‌లు

సోంపేట, అక్టోబర్ 5 (వార్త): సోంపేట మండలం ఉప్పలాం పంచాయితీ ఎకువూరు గ్రామంలో దుర్గా నవరాత్రులు సందర్భంగా శనివారం భారీ ఎత్తున చండీ యాగ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీమంత్రి గౌతు శివాజీ దంపతులు, ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాలం అశోక్, టీడీపీ సీనియర్ నేతలు జికె నాయుడు, సూరాడ చంద్ర మోహన్, బడె తమ్మయ్య, బడె ఈశ్వరరావు, టీడీపీ సీనియర్ కార్యకర్తలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అగ్రిగోల్డ్ బాదితలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి శివాజీ, అశోక్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జె.గిరిబాబు, ఈ.భాస్కరావు, యస్ లక్మినారాయణ, టి.యాదవరావు, కె.నారాయణ, బడే.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## స్వేచ్ఛవతి ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 05, (వార్త): గ్రామదేవత స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ నర్తు రామా రావు పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామారావు మాజీ ఎంపిపి నర్తు చామంతి దంపతులు పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ స్వాగతం పలికి సన్మానించారు.

## 12 వరకు దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు







శ్రీకాకుళం, అక్టోబరు 5 (వార్త): దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఈ నెల 3న ప్రారంభమయ్యాయని, 12వ తేదీ వరకు కొనసాగుతాయని సంప్రదాయం, వెడ్డింగ్ ఈవెంట్స్ ప్రతినిధులు బల్లాడ తరుణాసాయిరెడ్డి, బల్లాడ గణేష్ రెడ్డి తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి వరకు అమ్మవారి పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నట్టు పేర్కొన్నారు. 5న రాత్రి ఏడు గంటల నుంచి భజన, 6న సాయంత్రం ఏడు గంటల నుంచి 8 గంటల వరకు కోలాటం, 8 గంటల నుంచి పది గంటల వరకు సంప్రదాయ నృత్యాలు, 7న 11 జంటలతో కుంకుమపూజలు, 8న సాయంత్రం పలు సన్నిదానాలతో కలిసి భవానీల భజనలు, 9న హోమం, 10న 108 జంటలతో లక్ష గాజుల పూజ, 11న రెండు వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ, 12న దీపారాధన అనంతరం అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు మరింత విజయవంతంగా నిర్వహిస్తామని తరుణసాయిరెడ్డి, గణేశ్రెడ్డి పేర్కొన్నారు.

## ఫకీరు పేట స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 05, ( వార్త): మున్సిపాలిటీ పరిధి 16 వార్డు ఫకీరు పేట రోడ్ లో గల లాలపేట స్కూల్ వద్ద ఎట్టకేలకు స్పీడ్ బ్రేకర్లు వేశారు. కొత్త రోడ్డు, వెడల్పు రోడ్డు కావడంతో పాటు ముఖ్య మైన రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ ను కలిపే ప్రధాన రహదారి కావడం తో వాహనాలు స్పీడ్ గా నడిపే అవకాశం ఉంది. రోడ్డు అంచునే స్కూల్ ఉండడం తో విద్యార్థులు ఆకస్మికంగా బయటకు వచ్చే ప్రమాదం ఉంది. దీంతో వైస్ చైర్ పర్సన్ ఉళాల భారతీ దివ్య విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమిషనర్ రమేశ్ స్పీడ్ బ్రేకర్లు వేయించారు.కాంట్రాక్టర్ గుజ్జు నారాయణ రెడ్డి చేపడుతున్న పనుల ను వైస్ చైర్ పర్సన్ పరిశీలించారు.

## విధుల్లో చేరిన నూతన డి.టి, ఆర్.ఐ






జలుమూరు, అక్టోబర్ 05, (వార్త): జలుమూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో బదిలీపై ఇక్కడికి డీటీగా కే మధుబాబు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇతను ఇదివరకు సారవకోట మండలంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడకు డీ.టీగా విధులలో చేరి బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా మండల ఆర్.ఐ గా పి కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.

## నియోజకవర్గ ప్రజలకు
# రుణపడి ఉంటాను

- మీ ఆదరాభిమానాలు మరువలేనివి
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
- సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు




శ్రీకాకుళం అక్టోబరు 5 (వార్త): ఎన్నికల్లో తన గెలుపునకు ఎంతగానో సహకరించిన నియోజకవర్గంలో ప్రజల సహకారం, అభిమానం మరువలేనిదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ బి కాలనీ వాసులు ఎమ్మెల్యే శంకర్ ను సాధనంగా ఆహ్వానించిన మేరకు శనివారం ఆయన అక్కడికి వెళ్లారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఘన స్వాగతం పలికి స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాలువాతో సత్కరించి పూలమాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలు తన వెంటే ఉంటూ అందిస్తున్న సహాయ సహకారాలకు తాను కృతజ్ఞతుడినై ఉంటానని చెప్పారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఈ అవసరం ఉన్న తనను నేరుగా కలవచ్చని కాలనీవాసులకు ఎమ్మెల్యే శంకర్ హామీని ఇచ్చారు. నగర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, త్వరలోనే పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన సుందర శ్రీకాకుళం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు విశాఖ బి కాలనీ వాసులతో ఎంతో అనుబంధ ఉందని అది చిరకాలం తనతో పాటే ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని వారికి హామీని ఇచ్చారు.

## మహిళ హోంగార్డు సిబ్బందికి చీరలు పంపిణీ



శ్రీకాకుళం అక్టోబరు 5 (వార్త): శ్రీ దుర్గా దేవి అమ్మవారి నవరాత్రి నవరాత్రుల వేడుకలు భాగంగా శ్రీకాకుళం పట్టణంలో నానుబాలు వీధిలో కొలువైన విజయదుర్గమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆరవిల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో, ఊర్వశి సిల్క్ అధినేత దేవరశెట్టి ప్రదీప్, కాంచనలత దంపతుల సౌజన్యంతో శ్రీకాకుళం జిల్లాలో పనిచేస్తున్న మహిళా హోంగార్డులకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారి చేతుల మీదుగా సుమారు 91 మంది మహిళా హోంగార్డులకు అమ్మవారి చిత్రపటం,చీరలు పంపిణీ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి నవరాత్రుల్లో ప్రతి ఒక్కరు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి కరుణ, కటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. సామాజిక కార్యక్రమాలతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా మహిళా హోంగార్డు సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని అని పేర్కొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా ధాన్యం సేకరణ
### జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్




శ్రీకాకుళం, అక్టోబరు 5 (వార్త): జిల్లాలో 2024-25 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు అనుసరించాల్సిన విధి విధానాలపై వివిధ శాఖల అధికారులుతో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా, ధాన్యం సేకరణ కేంద్రాలు, సీఎంఆర్ రైస్, కనీస మద్దతు ధర వంటి అంశాలపై ఆయన ఈ సందర్భంగా చర్చించారు. ఈ ఖరీఫ్ సీజన్లో దాదాపు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనాకు గాను, స్థానిక వినియోగం నిమిత్తం 1.04 లక్షల మెట్రిక్ టన్నులు పోను ఈ -పంట, ఈ - కేవైసీ ఆధారంగా దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం నిర్ణయించుకున్నామని వివరించారు. అవసరమైన సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 2024%-%25 ఖరీఫ్ సీజన్లో గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320 (75 కేజీలకు రూ.1,725)లుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించినట్లు ఆయన వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఈ - పంట కింద 3,59,616 ఎకరాలు నమోదు అయిందని, ఈ కేవైసీ 3,26,521 ఎకరాలకు పూర్తయిందని వివరించారు. ఈ- కేవైసీ లో రాష్ట్ర సగటును చేరుకోని మండలాలు రెండు రోజుల్లో నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు కే సాయి ప్రత్యూష, ఎం కృష్ణమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.సూర్యప్రకాశరావు, సివిల్ సప్లైస్ డిఎం శ్రీనివాసరావు, పలువురు అధికారులు హాజరయ్యారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అలరించిన కోలాటం

పాతపట్నం, అక్టోబర్ 5(వార్త):శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పాతపట్నం నీలమణి దుర్గమ్మవారు భక్తులకు గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి గుడి ఆవరణలో పర్లాకిమిడి హిమగిరి మాస్టారు నేతృత్వంలో జై సంతోషిమాత కూచిపూడి వారితో కోలాటం నిర్వహించారు. వీరికి అమ్మవారి దేవస్థానం తరఫున జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో టి.వాసుదేవరావు, రికార్డ్ అసిస్టెంట్ కోడి సుదర్శనరావు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# ఎరువు..దరువు

- అధిక ధరకు అమ్ముతున్న వర్తకులు
- నైట్రేట్ కొంటేనే యూరియా
- అన్నదాత ఆక్రోశం
- ఉన్నతాధికారులు స్పందించాలని అభ్యర్థన




(పలాస)

ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అవి ఆచరణలో అమలు కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో వరి పంటకు సంబంధించి ఎరువుల ధరలు అమాంతంగా పెంచేశారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి రైతు భరోసా కేంద్రాల వద్ద ఎరువులు అమ్మాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదని వారు వాపోతున్నారు. కాశీబుగ్గలోనే సిండికేట్ వ్యాపారి తనకు నచ్చినట్లుగా యూరియా అమ్ముతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదీగాక వ్యాపారస్తుల వద్దకు వెళితే నైట్రేట్ కొంటేనే యూరియా ఇస్తామని మెలిక పెడుతున్నారని వారు ఉసూరుమంటున్నారు. యూరియా బస్తా రూ.270లకు అమ్మాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. యూరియా బస్తాతో పాటు నైట్రేట్ కొనుగోలు చేయాలంటే రూ.500లు అదనంగా అవుతోందని బాధిత రైతులు పేర్కొన్నారు. దీనిపై వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేసినా..వ్యాపారస్తులకే కొమ్ముకాస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.



## పేదలకు నిత్యావసరాల పంపిణీ



వంగర, అక్టోబర్ 5(వార్త): కొప్పరవలస గ్రామంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు శనివారం ఐదు నిరు పేద కుటుంబాలకు ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 10 కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, 1లీటర్ నూనె, 1 కిలో బంగాళాదుంపలు, కారం ప్యాకెట్, పసుపు పేస్ట్, సబ్బు తదితరాలు అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొంగ అప్పలనాయుడు, సేవాదళ్ సభ్యులు సాదెం వెంకటరమణ, సొంగ రాంబాబు, తూముల పాపారావు, కొప్పర శ్రీను, సొంగ అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా మంగమ్మ, ఆర్ఐగా రామారావు





వంగర, అక్టోబర్ 5(వార్త): వంగర వెలుగు ఏపీఎంగా తెర్లి మంగమ్మ నియమితులయ్యారు. ఇక్కడ ఇంతవరకూ పనిచేసిన మీసాల చక్రపాణిని మన్యం పార్వతీపురం జిల్లా భామిని మండల ఏపీఎంగా బదిలీపై వెళ్లారు. ఈమేరకు సంబంధిత పీడీ ఉత్తర్వులు జారీ చేశారు. మంగమ్మ శనివారం బాధ్యతలు చేపట్టారు. వంగర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బోనెల రామారావు నియమితులయ్యారు. ఈయన రాజాం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఆర్ఐగా పనిచేసిన జె.మురళి రేగిడి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు.

## నరసన్నపేట ఇంజినీరింగ్ అధికారిగా నర్సింగరావు



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట మండల ఇంజినీరింగ్ అధికారిగా బగ్గు నర్సింగరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భవనాలను సకాలంలో పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ, సహకారాలతో మండల అభివృద్ధికి పని చేస్తామ న్నారు. ఈయన శ్రీకాకుళం నుంచి బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# పూరి-తిరుపతి వందేభారత్ స్లీపర్ నడపాలి



రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 5(వార్త): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరి నుంచి తిరుపతికి వందేభారత్ స్లీపర్ ట్రైన్ నడపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు భువనేశ్వర్ మైఫెయిర్ హెూటల్‌లో జరిగిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్ఛాపురం, పలాసల్లో అమృత్ భారత్ స్టేషన్ల పనుల పురోగతి, జాడుపూడి, మందస, పలాస ఎఫ్ఓబీ నిర్మాణాల జాప్యం, పలు స్టేషన్లో రైళ్ల హాల్ట్‌లపై ప్రస్తావించారు. ఆ జగన్నాథుడు సన్నిధి నుంచి వేంకటేశ్వరస్వామిని అనుసంధానించేలా శ్రీకాకుళం మీదుగా పూరి-తిరుపతి వందేభారత్ స్లీపర్ సర్వీసు, మూడు రాష్ట్రాల రాజధాని కలుపుతూ భువనేశ్వర్-విజయవాడ-సికింద్రాబాద్ వందేభారత్ సర్వీస్‌ను నడపాలని కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్టు రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. శ్రీకాకుళం జిల్లా రైల్వే అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందిస్తామని చెప్పారు. అనంతరం ఇచ్ఛాపురం రైలు యూజర్స్ కమిటీ పలు వినతులు అందజేసింది.

కార్యక్ర మంలో బెర్హంపూర్ ఎంపీ ప్రదీప్‌కుమా ర్ పాణిగ్రహి, చికిటి ఎమ్మెల్యే మనోరం జన్ ధ్యాన్ సమంతరాయ్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, జెడ్ఆర్ యూ సీసీ సభ్యులు కట్టా సూర్యప్రకాశ్, గోపాలరావు, రమేష్, బత్తుల రమణ, ఉల్లి రాజు పాల్గొన్నారు.



రైల్వే సమస్యలపై వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

## నరసన్నపేట ఈవోఆర్డీగా రేణుకాదేవి



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట మండల పరిషత్ పంచాయతీ విస్తరణాధికారిణిగా రేణుకాదేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో సారవకోట పంచాయతీ విస్తరణాధికారిగా విధులు నిర్వహించారు. ఇక్కడ పని చేస్తున్న రామకృష్ణారావుకు జి.సిగడాం బదిలీ అయింది. ఈ క్రమంలో రేణు కాదేవిని నరసన్నపేటలో నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల ఆర్థిక పరిస్థితుల మెరుగునకు కృషి చేస్తానన్నారు.

## అనాథ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేటలో ఎస్‌వీసీటీ వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని 30మంది విద్యార్థులకు దసరా పండుగ సందర్భంగా రెండు జతల దుస్తులు పంపిణీ చేశామని కోఆర్డినేటర్ రమేష్ తెలిపారు. వారధి ప్రాజెక్టు ద్వారా వీరికి ఉద్యోగాలు వచ్చేవరకు తమ ట్రస్ట్ అన్ని విధాలా బాధ్యత తీసుకుంటామన్నారు.




# రాజకీయాల్లోకి యువత రావాలి

పాతపట్నం, అక్టోబర్ 5(వార్త): యువత క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొనసాగాలనే ఆలోచన ఉన్న యువతీ, యువకులు సాధారణ సభ్యత్వం తీసుకొని తమ పార్టీలో చేరాలని కోరారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ తరం యువత అన్ని రంగాల్లో ముందున్నా.. క్రియాశీల రాజకీయాల్లో మాత్రం వెనుకడుగు వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత అనుకుంటే సాధించలేనిదంటూ ఏదీ లేదన్నారు. యువత దేశానికి వెన్నెముక అని, దేశం అభివృద్ధి చెందాలంటే కొత్త తరం యువత రాజకీయాలలోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత గ్రామాలు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# అబ్దుల్ కలాం అవార్డుకు దుర్గాప్రసాద్ ఎంపిక



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేటకు చెందిన సీహెచ్ దుర్గాప్రసాద్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. ఏటా ఉత్తమ విద్యా సంస్థల ప్రతినిధులకు ఈ అవార్డు ఇస్తుంటారు. ఈ ఏడాదికి దుర్గాప్రసాద్‌ను ఎంపిక చేసినట్టు సదరన్ ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ నాగయ్య శనివారం తెలిపారు. ఈ మేరకు దుర్గాప్రసాద్‌కు సమాచారం ఇచ్చారు. ఈ అవార్డును భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఈనెల 20న గుంటూరులో ప్రదానం చేస్తారు. దుర్గాప్రసాద్‌ను పలువురు అభినందించారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): జమ్మూ జంక్షన్‌లో ప్రైమ్ సూపర్ మార్కెట్, రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కోటబొమ్మాళి పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో 8న జాబ్ మేళా




Andhra Pradesh State Skill Development Corporation
(Department of skills Development & Training, Govt. of Andhra Pradesh)
Mini Jobmela in Srikakulam District
Venue : Govt. Degree College, Narasannapeta
Date : 08 – October,2024 @ 9.30 AM

| Company Name | Job Location | Job Role | Qualification | Passed Out Year | Gender |
|---|---|---|---|---|---|
| Apollo Pharmacies Ltd. | Across Vizag, Vizianagaram, Srikakulam, Mandasa, Ichchapuram | Pharmacist | M/B/D Pharmacy | Any | Male / Female |
| | | Retail Trainee Associate | SSC - Degree (Freshers) | | Male |
| RYK Techprivate Ltd. | Vishakapatnam | Trainee designer | Diploma Civil, Btech Civil, Mechanical, any Degree- computers | 2021 - 2024 | Male / Female |
| Hetero Labs Ltd. | Hyderabad | Production | B.Sc Chemistry, B.Com, B.A | 2020-2024 | Male |
| | | QC/ QA | MSC Chemistry | | |
| | | Apprenticeship | ITI Fitter | | |
| HDFC | Vishakapatnam | Business Development Executives & Sales Managers | Any Degree | 2021 - 2024 | Male |
| Daikin | Sricity | Operator (Quality/Production) | 1.Diploma in Mechanical/Production/ RAC/Automobilr/Electrical/Electronics 2.Degree in B.Sc Physics, Maths, Chemistry & Computer Science | 2023/2024 (No backlogs should be pending till date) | Male / Female |

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో ఈనెల 8న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె.గోవర్ధన్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో పలు కంపెనీలు పాల్గొంటాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, ఎం.ఫార్మసీ, బీ.ఫార్మస, డీ.ఫార్మసీ పూర్తి చేసి, 18–30 ఏళ్లు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పంచముఖి గాయత్రిగా అమ్మవారి దర్శనం



సారవకోట, అక్టోబర్ 5(వార్త): సారవకోట మండలం అవలింగిలో ఉన్న నీల మణి దేవి పాతపట్నం అమ్మవారిని శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శని వారం పంచముఖి గాయత్రిగా అలంకరించామని ఆలయ అర్చకులు చల్లపల్లి భాస్కరరావు తెలిపారు. తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ఆర్అండ్‌బీ ఏఈగా శ్రీనివాసరావు



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట రోడ్లు, భవనాల శాఖ డివిజన్ ఏఈగా శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన క్వాలిటీ కంట్రోల్ ఏఈగా పని చేస్తూ బదిలీపై నరసన్నపేటకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, భవనాల శాఖ అభివృద్ధికి అందరి సహాయ, సహకారాలతో పని చేస్తామన్నారు. గతంలో పనిచేసిన రాజశేఖర్ బదిలీపై శ్రీకాకుళం వెళ్లారు.

## విధుల్లో చేరిన నూతన డీటీ, ఆర్ఐ

జలుమూరు, అక్టోబర్ 5(వార్త): జలుమూరు మండల తహసీల్దార్ కార్యా లయ డీటీగా కె.మధుబాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన సారవకోట మండలం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. మండల ఆర్ఐగా పి.కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.



డీటీ మధుబాబు



ఆర్ఐ కిరణ్‌కుమార్

# నారాయణవలస సంతలో పశువుల అక్రమ రవాణా

**● చోద్యం చూస్తున్న అధికారులు**

(జలుమూరు)



ఆంధ్రా–ఒడిశా ప్రాంతాల నుంచి అక్రమంగా దిగుమతి అవుతున్న ఆవులను కోటబొమ్మాళి, జలుమూరు మండల సరిహద్దులో ప్రతి గురువారం జరిగే నారాయణవలస సంత కేంద్రంగా అనేక ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. గతంలో భారీ లారీల్లో తెలంగాణ–ఆంధ్ర సరిహద్దులకు ఈ వ్యాపారం సాగింది. ప్రస్తుతం పోలీసులు, పశుగణన సంస్థ ఆశీస్సులతో చిన్న, చిన్న వ్యానులతో సంత నుంచి సుదూర ప్రాంతాలకు తరలిస్తూ అక్కడి నుంచి కంటైనర్ లారీలతో ఎగుమతి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం నాటికి సంత పరిసర ప్రాంతాలకు అటు ఒడిశా.. ఇటు ఆంధ్ర సరిహద్దుల నుంచి మూగజీవాలను చేరుస్తున్నారని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లింలు సోదరులు..ఇక్కడ వ్యాపారులకు మధ్య దళారులను పెట్టుకుని వ్యాపారం జోరుగా సాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం నాడు సంతలో ఆవులు, ఇతర మూగజీవాలు గొర్రెలు, మేకలపై కనీసం పశుగణన శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ పరిశీలన లేకపోవడంతో ఈ వ్యాపారానికి అడ్డు లేకుండా పోయిందని పలువురు అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవాలని వారు కోరుతున్నారు.

## వృద్ధుడి ఆత్మహత్యాయత్నం.. కాపాడిన వీఆర్వో



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేటలోని మడపాం వద్ద ఉన్న వంశధార నదిలో ఓ వృద్ధుడు ఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డాడు. కోటబొమ్మాళి మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన బొత్స సిమ్మయ్య తన కొడుకు, కోడలు ఇబ్బందుల పాల్జేస్తున్నారని భోజనం కూడా పెట్టడం లేదంటూ శనివారం మధ్యాహ్నం వంశధార నదిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో స్థానిక వీఆర్వో అప్పలనాయుడు స్పందించి , వెంటనే నదిలో దూకి ఆయనను ఒడ్డుకు చేర్చారు.

## సంతబొమ్మాళి డీటీగా నారాయణరావు



సంతబొమ్మాళి, అక్టోబర్ 5(వార్త): సంతబొమ్మాళి మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కె.నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణరావు పలాస ఆర్డీవో కార్యాలయం నుంచి ఇక్కడికి వచ్చారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ డీటీగా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ కోటబొమ్మాళి వెళ్లారు. మండల సర్వేయర్‌గా డి.సుభాష్ బాధ్యతలు చేపట్టారు. సుభాష్ వజ్రపుకొత్తూరు మండలం నుంచి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డీటీ, మండల సర్వేయర్‌కు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. అన్నారు. శనివారం ఆయన నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాను దర్శించిన టీఎస్ సెక్రటేరియేట్ అసిస్టెంట్ సెక్రటరీ



పాతపట్నం, అక్టోబర్ 5(వార్త): పాతపట్నంలోని షిరిడి గిరిపై వెలసిన సాయి బాబాను శుక్రవారం సాయంత్రం తెలంగాణ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్రటరీ కోటేశ్వరరావు దర్శించుకున్నారు.

ఈయన జిల్లాకు చెందిన కరజాడ గ్రామవాసి. వీరికి బాబా వారి శేష వస్త్రాన్ని ఆలయ సిబ్బంది బహూకరించారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దు



పాతపట్నం, అక్టోబర్ 5(వార్త): పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును నూతన సీఐ వానపల్లి రామారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ పని చేసిన సీఐ నల్లి సాయి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రామారావు బాధ్యతలు చేపట్టారు. పాతపట్నం పరిధిలోని పలు అంశాల గురించి ఎమ్మెల్యే చర్చించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దని, ఇందులో పార్టీలు ఎక్కడా చూడాల్సిన పని లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎవరైనా పార్టీ పేరు కాని, తన పేరు గానీ చెప్పి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించ వద్దని సీఐకి సూచించారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగడమే తనకు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

**ఎంజీఆర్‌ను కలిసిన ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ**

పాతపట్నం ఎక్సైజ్ శాఖా సీఐ చీపురు కృష్ణారావు, ఎస్ఐ వి.శ్రీనివాసరావు శనివారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అప్పలస్వామి కుటుంబానికి తేజ పరామర్శ

సారవకోట, అక్టోబర్ 5(వార్త): బెజ్జి గ్రామ టీడీపీ నేత సంపతిరావు మురళి తండ్రి అప్పలస్వామి ఇటీవల స్వర్గస్తులవడంతో ఆయన కుటుంబ సభ్యులను శని వారం టీడీపీ రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నేతలు చెంచాల మౌళి, మూల అశోక్, అన్నుపురం సర్పంచ్ తాడేలా భీమారావు, సాధు అప్పలనాయుడు, దువ్వారి జయరాం, నక్క తవిటినాయుడు, గొంటి శంకర్ ఉన్నారు.



### రేషన్ కార్డుదారులకు..

# రూ.67కే కిలో కందిపప్పు

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): ప్రభుత్వ రేషన్ డిపోలలో రూ.67కే కిలో కందిపప్పు ఇస్తున్నట్లు నరసన్నపేట డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల నుంచి రేషన్ డిపో ద్వారా కందిపప్పు విక్రయిస్తామన్నారు.

ప్రస్తుతం కందిపప్పు రూ.150పైగా మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్నా యని, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండేందుకు ధర తగ్గించి విక్రయిస్తున్నట్లు తెలిపారు.




# అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాలు

**గిరిజన అభ్యుదయ సంక్షేమ సంఘం**

పలాస, అక్టోబర్ 5(వార్త): అభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాలను పాలకులు పట్టించుకోవడం లేదని, పాలకులు మారుతున్నప్పటికీ గిరిజన గ్రామాల్లో సమస్యలు అలాగే ఉన్నాయని ఏపీ గిరిజన అభ్యుదయ సంక్షేమ సంఘం ఆరోపించింది. పలాస మండలం లొత్తూరులో గిరిజన అభ్యుదయ సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఎస్.నారాయణ, గౌరవ అధ్యక్షుడు ఎస్.నరసింహరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు లేవని ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మందస, మెళియాపుట్టి, పాతపట్నం, పలాస మండలాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారని, వారంతా పోడు వ్యవసాయ నమ్ముకొని జీవిస్తున్నారని వారిని ఆదుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. జన్నసాయి నుంచి హెూల్డిగాం వరకు గిరిజన గ్రామాలకు తారు రోడ్ మంజూరు చేయాలని, లొత్తూరు గిరిజన ఆశ్రమ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, మందస, మెళియాపుట్టి, పాతపట్నం మండలాలను నోడల్ ఏజెన్సీ పరిగణిస్తూ ఐటీడీఏ కేటాయించాలని, మందస మండలం కొకడపుట్టి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. తర్లకోట పంచాయతీ మహాదేవపురం నుంచి కోటరింగ్, తాళభద్ర వరకు తారు రోడ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుల సంఘం నాయకులు కోనేరు రమేష్, ఎస్.ఈశ్వరరావు, ఎస్.మంగిలి తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలుచేయాలి




కొత్తూరు, అక్టోబర్ 5(వార్త): ఉచిత ఇసుక హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగారాపు సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. కొత్తూరులోని అంబేడ్కర్ జంక్షన్ వద్ద శనివారం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణాలకు పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి ఉచితంగా ఇసుక లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇసుక అందుబాటులోకి తీసుకువచ్చి, నిర్మాణాలు చేసుకొనే వారిపై అధిక భారం లేకుండా చూడాలని కోరారు. ఎన్నికల సమయంలో ఉచితంగా భవన నిర్మాణాలకు ఇసుకను ఇస్తామని ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి 100 రోజుల పాలన గడిచినా.. నేటికీ ఇసుక విధానంలో గత పాలకులకు.. నేటి పాలకులకు తేడా లేదని ఆరోపించారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అందరికీ ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, తెల్లన్న, కార్మిక సంఘాల నాయకులు రమణ, అప్పన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్‌కు 74 మంది గైర్హాజరు

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ టెట్ ఎగ్జామ్స్ సెంటర్లో శనివారం టెట్ నిర్వహించామని ఎంఈవో దాలినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 330 మందికి 292 మంది హాజరయ్యారని, 38 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే పరీక్షకు 330 మందికి 294 మంది హాజరయ్యారని 36 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం 74 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.



## సర్పంచ్ సొంత నిధులతో రహదారి



జలుమూరు, అక్టోబర్ 5(వార్త): అల్లాడపేట సర్పంచ్ కళ్యాణం శ్రీనివాసరావు తన పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులను వెచ్చించారు. స్మశాన వాటికకు గ్రావెల్ రహదారి నిర్మాణానికి శనివారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో కూడా రహదారి నిర్మాణాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## హౌసింగ్ ఏఈగా రాజేంద్రప్రసాద్



నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట మండలం గృహ నిర్మాణ శాఖ ఏఈగా రాజేంద్రప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఈగా పనిచేసి శంకరరావు శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఈయన ఎచ్చెర్ల మండలం నుంచి బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజేంద్రకు గృహ నిర్మాణ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## విశ్రాంత ఎంఈవో నరసింహులు మృతి




పలాస, అక్టోబర్ 5(వార్త): విశ్రాంత ఎంఈవో బడగల నరసింహులు శని వారం ఉదయం చిన్నబడాంలో గల తన స్వగృహంలో కన్ను మూశారు. ఆయన గార, సీతంపేట, దోనుబాయి, ఇచ్ఛాపురం, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో కూడా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పలువురి మన్ననలు పొందారు. ఈయన మృతిపై పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, ఏపీ రైతు సంఘం నాయకులు చాపర వేణుగోపాల్, పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు సంతా పాన్ని వ్యక్తం చేశారు. నరసింహులుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## నేడు జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం జిల్లాస్థాయి సీనియర్స్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్టు సభ్యులను విజయవాడలో అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ 2024కు పంపిస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలన్నారు.

## ఈవో పీఆర్‌డీగా ప్రభాకరరావు



సారవకోట, అక్టోబర్ 5(వార్త): సారవకోట ఈవోపీఆర్డీగా ప్రభాకరరావు శుక్ర వారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఈవోపీఆర్డీగా పనిచేసిన రేణుక నరసన్నపేటకు బదిలీపై వెళ్లారు. నాలుగేళ్ల నుంచి మండలానికి పంచాయతీరాజ్ ఇంజనీర్ లేకపోవడంతో పీఐయూ ప్రాజెక్టులో పనిచేసిన జి.భార్గవని నియమించారు. తహసీల్దార్ కార్యాలయ డీటీగా రవికుమార్ నియమితులయ్యారు.

## అసిరితల్లి ఆలయం వద్ద పారిశుధ్య పనులు

నరసన్నపేట, అక్టోబర్ 5(వార్త): నరసన్నపేటలోని శివనగర్ కాలనీ జంక్షన్ వద్ద వెలసిన అసిరితల్లి అమ్మవారి ఆలయం వద్ద శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశామని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయానికి ఎదురుగా ఉన్న వంశధార కాలువలోని పూడికను తీసి భక్తులు రాకపోకలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.



[illegible] 532001 [illegible] 9963063761, 9160000247, [illegible]:016413